

ధర్మపురి: పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధర్మపురి: బుగ్గారంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్

# కొప్పులను గెలిపించుకుందాం

- బీఆర్ఎస్ పాలనలోనే ధర్మపురి అభివృద్ధి
- గ్రామాల్లో నాయకుల ప్రచారం
- కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం

ధర్మపురి, అక్టోబర్ 29: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌నే ధర్మపురి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిద్దామని కోరుతూ ధర్మపురిలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 5, 6, 7వ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా 'బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో-కేసీఆర్ బాటలో ఇంటింటికీ ఈశ్వరన్న' పేరుతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ అందించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో నాయకులు మాట్లాడుతూ.. ధర్మపురి తలాపున గోదావరి ఉన్నప్పటికీ కాంగ్రెస్ పాలనలో తాగునీటికి అరిగోసపడ్డామని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ కృషితో ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో ఏదైనా లోపం ఏర్పడితే నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా రూ.2కోట్లు వెచ్చించి బోలీ చెరువు ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం ధర్మపురి పట్టణంలో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కరించబడిందన్నారు. అలాగే ధర్మపురి ప్రాంత ప్రజల వరప్రదాయినిగా ఉన్న అక్కపెల్లి చెరువును గోదావరి నీటితో నింపేందుకు రూ.70 కోట్లు వెచ్చించి గోదావరి ఆధారంగా ఎత్తిపోతల పథకం నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. రూ.4 కోట్లతో ధర్మపురి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించుకున్నామని చెప్పారు. గోదావరిలో భక్తులు స్నానాలు చేసేచోట మురుగునీరు కలువకుండా రూ.6.50 కోట్లతో మహాడ్రైనేజీని నిర్మించి మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని చెప్పారు. పట్టణంలోని కూడళ్లన్నీ సుందరీకరించడం వల్ల పట్టణం కొత్తశోభ సంతరించుకున్నదన్నారు. దేవాలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు కేటాయించగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను అమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని చెప్పారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టి బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి, అక్టోబర్ 29: మంత్రి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని జడ్పీటీసీ బాదినేని రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం బుగ్గారం, గోపులాపూర్, వెల్గొండ, చిన్నాపూర్, సందయ్యపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మంత్రి ఈశ్వర్, ఎల్ఎమ్ కొప్పుల ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఎల్ఎమ్ కొప్పుల ట్రస్ట్ ద్వారా వందలాది మంది పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారని, నియోజకవర్గంలో 22 మెగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని వివరించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గాలిపెల్లి మహేశ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ తాండ్ర సత్యనారాయణరావు, వైస్ ఎంపీపీ జోగినపల్లి సుచేందర్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పొన్నం సత్తయ్యగౌడ్, సర్పంచులు మూల సుమలత-శ్రీనివాస్, కొమ్మినేని నారాయణ, తిరుపతి, దమ్ము లతశ్రీ-నర్సింగం, ఎంపీటీసీలు లక్ష్మి, బుచ్చయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జితేందర్, ఉపసర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

పెగడపల్లి, అక్టోబర్ 29: కీచులాటపల్లి, లింగాపూర్, రాములపల్లి, నందగిరి, బతికపల్లి, ఐతుపల్లి, మద్దులపల్లి, నంచర్ల గ్రామాల్లో ఆదివారం ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మండల, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. లింగాపూర్ గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పెగడపల్లి విండో ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌రావు, మాజీ ఎంపీపీ సత్తయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రత్యేక పూజలు చేపట్టి, గ్రామంలోని ఓటర్లకు వాటిని పంపిణీ చేశారు. ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు తదితరులున్నారు. నందగిరిలో విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, కీచులాటపల్లిలో పార్టీ మండల అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం ఆధ్వర్యంలో నాయకులు ఇం టింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు స్వప్న, గంగాభవాని, రాకేశ్, కొండయ్య, అనూష, ఎంపీటీసీలు రవీందర్, స్వాతి, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, కో-ఆప్షన్ సభ్యుడు రహీం, మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, మహిళా అధ్యక్షురాలు మమత, నాయకులు బండి వెంకన్న, మాదారపు కరుణాకర్‌రావు, నారెడ్డి రాజిరెడ్డి, తాటిపాముల రాజు, విజయ్ యాదవ్, తిరుపతి, సాగర్, లోకేశ్‌యాదవ్, తిరుపతి యాదవ్, తిరుపతిరెడ్డి, వీరేశం, జానీ, నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 29: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మంత్రి ఈశ్వర్ చేపట్టిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, మార్కెట్ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, యూత్ అధ్యక్షుడు తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు సింధూజరెడ్డి, సర్పంచులు రమేశ్, నరేశ్, విద్యాసాగర్, లక్ష్మణ్, రవిగౌడ్, కొమురయ్య, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మూగల సత్యం, అల్లం దేవమ్మ తదితరులున్నారు.

## కొప్పులకు ఘన స్వాగతం


ధర్మారం, అక్టోబర్ 29: ధర్మారం మండలం గోపాలరావు పేట గ్రామంలో ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రాష్ట్ర మంత్రి ఈశ్వర్‌కు మహిళలు, చిన్నారులు వినూత్నంగా స్వాగతం పలికారు. మంత్రి రాక కోసం మహిళలు బతుకమ్మ ఆట ఆడగా, ఆదివారం సెలవు కావడంతో చిన్నారులు గులాబీ జెండాలతో ఉత్సాహంగా మంత్రి ఈశ్వర్ ర్యాలీలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొప్పుల నందిని ప్రచారం




ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి ఈశ్వర్ కూతురు నందిని


ధర్మారం, అక్టోబర్ 29: ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కజ్జరెడ్డి పల్లి గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. నర్సింగాపూర్ గ్రామంలో పార్టీ మండల యూత్ కో ఆర్డినేటర్ ఆకారి సత్యం, గ్రామాధ్యక్షుడు బొజ్జ మహిపాల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ధర్మపురి : ఆరెపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



పెగడపలి : లింగాపూర్‌లో మ్యానిఫెస్టోకు పూజలు చేస్తున్న పార్టీ నాయకులు



వెల్గటూర్: మాట్లాడుతున్న నాయకులు, హాజరైన కార్యకర్తలు

# నర్సన్న ఆలయంలో సంప్రోక్షణ పూజలు

ధర్మపురి, అక్టోబర్ 29 : ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో ఆదివారం పండితులు సంప్రోక్షణ పూజలు ఘనంగా నిర్వహించారు. చంద్రగ్రహణం సందర్భంగా శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఆలయాన్ని మూసివేసి ఆదివారం ఉదయం తెరిచారు. చంద్రగ్రహణం ఏర్పడ్డ సందర్భంగా ఉదయం 6 గంటలకు ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్చారణలతో సంప్రోక్షణ, చంద్రగ్రహణ శాంతి హోమం, పూర్ణాహుతితో పాటు అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజలను ఘనంగా నిర్వహించారు.

## ఆలయంలో భక్తుల రద్దీ..

చంద్రగ్రహణం ఏర్పడిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి గోదావరి స్నానానికి ఆదివారం క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరి నదిలో గ్రహణవిడుపు స్నానాలు ఆచరించి, సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

## భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న యమధర్మరాజుస్వామివారి ఆలయంలో ఆదివారం భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులు యమధర్మరాజు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వేద పండితుడు ముత్యాల శర్మ, అర్చకులు ప్రదీప్‌కుమార్, సంతోష్‌కుమార్, కల్యాణ్, అరుణ్‌కుమార్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ పాల్గొన్నారు.



గ్రహణం అనంతరం హోమం నిర్వహిస్తున్న పండితులు